:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (25.04.2021)

**01.** పల్లవి : రాముని మరవకవే ఓ మనసా !
రాముని మరవకవే ఓ సీతా రాముని మరవకవే !! !! రాముని !!

**02.** చరణం : రాముని యాగము గాచిన పాప వి - !
రాముని సద్గుణ ధాముని సీతా !! !! రాముని !!

**03.** చరణం : ధీరుని దైత్య విదారుని లోకా - !
ధారుని వంశోద్ధారుని సీతా !! !! రాముని !!

**04.** చరణం : ధ్యేయుని మునిజన గేయుని ఘననిభ !
కాయుని దేవరాముని సీతా !! !! రాముని !!

**05.** చరణం : వాసవ హృదయ నివాసుని బహురవి !
భాసుని శుభకర వేసుని సీతా !! !! రాముని !!

**06.** చరణం : గీత ప్రియుని విధాత నుతుని కం - !
జాత బంధుకుల జాతుని సీతా !! !! రాముని !!

**07.** చరణం : దానవ హరు నీశాన వినుతుని స - !
దా నరోత్తముల మాన రక్షకుని !! !! రాముని !!

**08.** చరణం : శోభనదుని గిరిజా బాహుని దురి - !
తేభహరుని బహు ప్రభావుని సదా !! !! రాముని !!

**09.** చరణం : శీలిని సద్గుణ శాలిని ఘనుని క - !
పాలి నుతుని వనమాలిని సీతా !! !! రాముని !!

**10.** చరణం : శ్రీ గురుచరణము లే గతియనిన స - !
దాగతిజ హితుని త్యాగరాజ వినుతుని !! !! రాముని !!

\- - -